కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
గురువారం 01, ఆగష్టు 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## భూసేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చెయ్యండి : అదనపు కలెక్టర్

4



## రెవెన్యూ సమస్యలు త్వరగా

# పరిష్కరించండి

- **కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ధరణి, ప్రజావాణి, ధృవీకరణలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల మిగతా 2లో..



## ముదిగొండలో రైతు రుణమాఫీ సంబరాలు...

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లు నందిని**

3



### ఖమ్మం నుండి సూర్యాపేట వెళ్లే వాహనదారులకు

# తీరనున్న కష్టాలు



- **సూర్యాపేట హైవే పై ఎంట్రీ వద్ద ఫ్లై ఓవర్‌కు మంత్రి తుమ్మల ప్రతిపాదనలు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** సూర్యాపేట హైవే పే ఎంట్రీ వద్ద ఫ్లై ఓవర్ మంజూరి కోసం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి మరియు నేషనల్ హైవే అథారిటీ అధికారులకు ఫ్లై ఓవర్ లేకపోవటం వల్ల జరిగే అనేక రోడ్డు ప్రమాదాలను వివరిస్తూ మరియు దానిని బ్లాక్ స్పాట్ గా గుర్తించి, ఫ్లై ఓవర్ మంజూరు చేయుటకు లేఖ రాయగా, మంజూరి చేసిన నేషనల్ హైవే అథారిటీ. మంజూరి అయిన ఫ్లై ఓవర్ పనులను వెంటనే ప్రారంభించాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను కోరిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. సూర్యాపేట నుండి దేవరపల్లి నేషనల్ హైవేలో భాగంగా నిర్మాణం చేసిన రహదారి ఎంతో సౌకర్యంగా ఉన్నప్పటికీ ఖమ్మం నుంచి మిగతా 2లో..



# రెవెన్యూ సమస్యలు త్వరగా పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి..)



స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ప్రజల సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలోని డిటి, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అన్ని క్యాటగిరిలకు చట్టాలపై అవగాహన కలిగేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రెవిన్యూ అధికారులకు సబ్జెక్ట్ పై పూర్తి నాలెడ్జ్ ఉండాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం స్పందించలేదు అనే మాట రావద్దన్నారు. ధరణి దరఖాస్తులు సమర్పించే పుడు మాడ్యూల్ ప్రకారం సంబంధిత అన్ని డాక్యుమెంట్లు జతచేయాలన్నారు. డాక్యుమెంట్ల పరిశీలన పక్కాగా చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు సమర్పించిన నెలలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మండల తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని, దరఖాస్తు పెట్టే ముందు దరఖాస్తుదారునికి పూర్తి అవగాహన కలిగేలా గైడ్ చేయాలని అన్నారు. ప్రతి సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టాలని, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం సాయంత్రం శాఖల వారిగా దరఖాస్తుల పరిష్కారం పై నివేదిక సమర్పించాలని అన్నారు. ప్రతి శుక్రవారం శాఖాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, స్వీకరించిన అర్జీలపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగొద్దని కలెక్టర్ అన్నారు. ఎస్టీ, ఎస్సి, మానవ హక్కుల, గ్రీన్ ట్రిబ్యునల్ తదితర కమీషన్లకు నివేదికలు సమయంలోగా సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసీల్దార్లు జారీచేసే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణల దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా జారీ అయ్యేలా చూడాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల పరిశీలన పెండింగులు లేకుండా వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఫెన్సింగ్, ప్రభుత్వ భూమి అని నామసూచికల ఏర్పాట్లు చేయాలన్నారు. చెరువుల భూముల విషయమై ఇర్రిగేషన్, రెవిన్యూ, గూగుల్ మ్యాపులు సరిచూసుకొని భూముల ఆక్రమణలు కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, ఆర్ఐ లు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నుండి సూర్యాపేట వెళ్లే వాహనదారులకు తీరనున్న కష్టాలు

(మొదటిపేజీ తరువాయి..)

సూర్యాపేట వచ్చే వాహనాలు విజయవాడ నుండి హైదరాబాద్ హైవే పై ఎంట్రీ వద్ద సూర్యాపేట వైపు వెళ్ళి ముందుకు వెళ్ళాక యూ టర్న్ తీసుకుని హైదరాబాద్ వైపు రావల్సిన పరిస్థితి ఉందని, యూ టర్న్ కష్టాలు లేకుండా ఫ్లై ఓవర్ నిర్మాణం చేస్తే వాహనదారులు సులువుగా ప్రయాణం చేసే సౌకర్యం ఉంటుందనీ మంత్రి తుమ్మల గారు చొరవ తీసుకొని కేంద్రమంత్రి గడ్కరి గారితో ఫ్లై ఓవర్ నిర్మాణంపై చర్చించి సత్వరమే పనులు చేపట్టాలని కోరారు. ప్రయాణంలో సౌకర్యంతో పాటు ఎలాంటి యాక్సిడెంట్ లు జరగకుండా ఉండటం కోసం ఫ్లై ఓవర్ ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు అభిప్రాయపడ్డారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా దీనిని బ్లాక్ స్పాట్‌గా గుర్తించి ఫ్లైఓవర్ నిర్మించడం వలన అనేక ప్రమాదాలు నివారించగలుగుతామని, ఈ ఫ్లై ఓవర్ నిర్మాణ మంజూరికి సహకరించిన నేషనల్ హైవే అథారిటీ అధికారులకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.

## కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణపై కసరత్తు

- తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- ఆగస్టు 20లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని తీర్మానం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణ పై ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశము బుధవారం నిర్వహించింది. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు ఆగస్టు నెల 20వ తేదీ లోపు నిర్వహించాలని తీర్మానించారు.అదేవిధంగా త్వరలోనే మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించాలని అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే నిర్వహణ ఏర్పాట్ల పై దృష్టి సారించాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలు కూడా ఖమ్మం వేదికగా నిర్వహించాలని తీర్మానించారు. అసోసియేషన్ బలోపేతం అవ్వడం ద్వారా కబడ్డీ క్రీడను మరింత వెలుగులోకి తీసుకుని రావొచ్చని సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల కృష్ణ ఫర్ బాబు, సామినేని హరిప్రసాద్, మోతారపు సుధాకర్ , పిచ్చయ్య, మేకల మల్లిబాబు, నాగార్జున రెడ్డి, అయితం రాజు డాక్టర్ సుధాకర్, ప్రసాద్ రావు, వెల్లంకి స్వామి, మోదుగు మోహన్ రావు, సిహెచ్. సుధాకర్, వి. సత్యనారాయణ, కె. లాలయ్య మల్లేష్ , చిలకా రాములు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులుకు అమ్మ ఫౌండేషన్ చేయూత..

- ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన మల్లు నందిని విక్రమార్క





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** వికలాంగులకు డిప్యూటీ సీఎం సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నందిని విక్రమార్క మాట్లాడుతూ మనం ఊహించని విధంగా మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది. విజన్ ఉన్న నాయకుడు మన భట్టి విక్రమార్క అని అన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖ చేసిన 700 కోట్లు అప్పులను తీరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు హామీల అమలు కోసం రోజు రాత్రి రెండు మూడు గంటల వరకు పనిచేస్తు న్నారు. భట్టి విక్రమార్క ఏ స్థాయిలో ఉన్న మధిర నియోజకవర్గాన్ని మర్చిపోరని అన్నారు. మెటల్ రోడ్ లు ..లింక్ రోడ్లు..మోడల్ స్కూల్ తో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతు ంది. నియోజకవర్గ ప్రజలు ఎవరు ఆ ధైర్య పడవద్దు మేం మీకు మీకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్‌పై హత్య ప్రయత్నం





మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:మధిర మండలం దెందుకూరు గ్రామం లో బుధవారం అంగన్వాడి టీచర్ గుర్రం అరుణ పై హత్య ప్రయత్నం సంఘటన చోటు చేసుకుంది. దెందుకూరు అంగన్వాడి టీచర్ గా పని చేస్తున్న గుర్రం అరుణ భర్త గుర్రం వెంకట్రావు బండిపై బుధవారం ఉదయం అంగన్వాడి సెంటర్ కి వెళ్ళింది. అరుణ భర్త గుర్రం వెంకట్రావుని చంపటానికి ఆమె మరిది కొడుకు గుర్రం సాయికుమార్ అంగన్వాడి సెంటర్‌కి రాగా అరుణని దింపి వెంకటరావు తన పొలానికి వెళ్లడాన్ని గమనించని సాయికుమార్ టీచర్ అరుణ వరండాలో ఉన్న సమయంలో నీ మొగుడిని చంపడానికి వచ్చాను దొరకలేదు అని అతని వద్ద ఉన్న పెట్రోల్తో కిరోసిన్ బాటిల్ను తనపై విసిరి వేయగా వెంటనే పెద్ద మంటలు రావడంతో అంగన్వాడి సెంటర్లో ఉన్న ఇద్దరు పిల్లలకి ఇబ్బంది అవుతుందని కేకలు పెడుతూ బయటికి పరిగెత్తుకుంటూ వెళ్ళింది. అది గమనించిన పక్కింటి వారు వెంటనే బెడ్ షీట్స్ తోటి మంటలను ఆర్పి చికిత్స నిమిత్తం మధిర గవర్నమెంట్ హాస్పటల్ కి తరలించగా పరిశీలించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేశారు. కానీ ఇది అంగన్వాడి టీచర్ పై హత్య చేయడానికి రాలేదనీ తన భర్త దొరకలేదు కాబట్టి టీచర్ పై ఈ దారుణం జరిగింది. వీరికి గతంలో ఎలాంటి గొడవలు లేవనీ ఎందుకు అలా చేశాడన్నది తెలియాల్సి ఉన్నదనీ పోలీసు అధికారులు తెలిపారు.

## శతచండీ సహిత రుద్రయాగం...

- పూర్ణాహుతి పూజలో మల్లు నందిని





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: ఖమ్మం పట్టణంలో అయోధ్య రామరాజ్య నివాసము యాగశాల ప్రాంగణంలో శతచండీ సహిత రుద్రయాగం పూర్ణాహుతి పూజలో పాల్గొన్న డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క గారు అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు వారితో పాటు రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య గారు, పలువురు ప్రముఖులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముదిగొండలో రైతు రుణమాఫీ సంబరాలు...

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లు నందిని

ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి: ముదిగొండ మండలంలో రుణమాఫీ సంబరాలు జరుపుకున్నారు. మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు ఇంటి నుండి ప్రధాన కూడలి వద్దకు రైతులు, కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీ ముఖ్య అతిథిగా పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చిత్రపటాలకు మల్లు నందిని విక్రమార్క పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సతీమణి, అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా ముదిగొండ మండలం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ముదిగొండ ప్రధాన కూడలి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమ ంత్రి భట్టి విక్రమార్క మల్లు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ముందుగా మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు నివాసం వద్ద భారీగా చేరుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నందిని విక్రమార్క కి ఘన స్వాగతం పలికారు అనంతరం బుల్లెట్ బాబు నివాసం వద్ద నుండి ముదిగొండ ప్రధాన



కూడలి వద్దకు డప్పులు, నాట్యాలతో పాటల హోరుతో భారీ ర్యాలీ గా వెళ్లారు అనంతరం ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు, కాంగ్రెస్



ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు పండుగ అని,ఇది రైతు రుణ మాఫీ కేవలం ట్రైలర్ మాత్రమే అని అభివృద్ధి,సంక్షేమం ఉరుకులు పెడుతుంది అని అన్నారు ఈ



కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యకులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్,వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఐనాల నరసింహ రావు, మట్టా రవీందర్ రెడ్డి, ఉసికేల రమేష్, బ్లాక్ అధ్యక్షుడు కందిమళ్ల వీరబాబు, మల్లెల అజయ్, మహ్మద్ అజ్గర్, పల్లిపాటి కృష్ణ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దిబ్బల సౌజన్య, గూడిపూడి బుచ్చి రామయ్య, వల్లూరి బద్రారెడ్డి,చెరుకుపల్లి రాంబాబు,చిమ్మసర్తి ఎల్లయ్య, బిక్షాల భిక్షం, భూక్యా ధర్మా,మాజీ ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి, పద్మా, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేద్దాం: కలెక్టర్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నట్లు, సద్వినియోగం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, స్థానిక రోటరీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసి, బుధవారం పాఠశాల భోజనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులతో మమేకమై విద్యా ప్రమాణాలు పరిశీలించా రు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇచ్చారా, పాఠ్య పుస్తకాలు అందించారా, పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం నాణ్యత వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్లు, కనీస వసతులు పరిశీలించా రు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని,



పిల్లలకు తప్పనిసరిగా చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి చదవడంతో పాటు, క్రీడలు, వ్యాయామం అవసరమని గుర్తించి న కలెక్టర్, పిల్లలకు పాఠశాలలో సరైన గ్రౌండ్ లేదని గ్రహించారు. పాఠశాల ప్రక్కనే వీధి వ్యాపారుల ప్రాంగణం ఉపయో గంలో లేక ఖాళీగా ఉండడంతో, పాఠశాల విద్యార్థులకు అట్టి వీధి వ్యాపారుల ప్రాంగణంలో క్రీడా సదుపాయ కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని పరిశీలించి, రోటరీ నగర్ పాఠశాల విద్యార్థులకు క్రీడల కోసం ఏర్పాట్లకు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, పాఠశాల హెచ్ఎం పి. పద్మ, ఉపాధ్యాయులు డివి. నాగేంద్ర బాబు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## భూసేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చెయ్యండి : అదనపు కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** నేషనల్ హైవే ప్రాజెక్టు పనులకు భూ సేకరణ నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, నేషనల్ హైవే ధాంసలాపురం ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ కోసం భూసేకరణ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లో భూమి కోల్పోతున్న వారికి సరైన నష్ట పరిహారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. నేషనల్ హైవే, రోడ్లు భవనాల ఇంజనీరింగ్ అధికారులు పెగ్



మార్క్ చేసి, కావాల్సిన భూసేకరణ కు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, నేషనల్ హైవే అధికారులు తదితరులు ఉన్నారు.

# బ్యాంకుల్లో అప్పు ఉన్న రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేయాలి...

- **సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ**

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** బ్యాంకుల్లో అప్పు ఉన్న ప్రతి ఒక్క రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ సమావేశం మేడికొండ నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సరళ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన రెండు లక్షల రుణమాఫీని ఎటువంటి ఆంక్షలు లేకుండా అందరికీ వర్తింపజేసి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వ మని నిరూపించుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను యధావిధిగా అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు. రూరల్ ప్రభుత్వ కార్యాలయాలను ఖమ్మం నగరం నుండి ఖమ్మం రూరల్ మండలానికి తీసుకువచ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెవిన్యూ మంత్రి పొంగులేటి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నెకంటి సంగయ్య, పి.మోహన్ రావు, నందిగామ కృష్ణ, పెండ్యాల సుమతి, మండల నాయకులు చావా నాగేశ్వరరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, ఏటుకూరి ప్రసాద్ రావు, కారుమంచి గురవయ్య, పొన్నం వెంకటరమణ, తాటి వెంకటేశ్వర్లు, ధనియాకుల రామయ్య,గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి గ్రామాలలో డ్రై డే కార్యక్రమం

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం జులై 31:** మండల పరిధిలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మాత ఆరోగ్య పోషణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చైతన్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా హెడ్ స్టాఫ్, ఫీల్డ్ స్టాఫ్ ఫీవర్ సర్వే సీజనల్ వ్యాధులకు సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించి రిజిస్టర్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమున్న చోట ఆరోగ్య క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం నరసాపురం ఆరోగ్య కేంద్ర పరిధిలోని రామారావు పేట గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించి రోగులకు పరీక్షించి మందులు అందించారు. పర్ణశాల ఆరోగ్య కేంద్రం పరిధిలోని సురవరం చిన్న బండి రేవు గడ్డోరిగట్ట గ్రామాలలో డ్రై డే కార్యక్రమాన్ని డాక్టర్ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో



నిర్వహించారు ఈ కార్యక్రమంలో నీరు నిల్వ ఉన్నచోట డివాటరింగ్ చేయడం ఆయిల్ బాల్స్ వేయడం వంటివి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుక రెడ్డి తెలుపుతూ.. ప్రజలు ప్రతి ఒక్కరూ దోమలు వ్యాప్తి చెందకుండా నీటి నిల్వలు లేకుండా చూడాలని దోమతెరలను వినియోగించుకోవాలని జ్వరం వచ్చిన వెంటనే ఆశ కార్యకర్తను గాని ఏఎన్ఎం ను గాని సంప్రదించి సమీప ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం డాక్టర్ సుభాష్ పర్ణశాల డాక్టర్ రేణుక రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు పెండింగ్‌లో ఉండొద్దు...

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** అర్జీలు పెండింగులో లేకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సీఎం ప్రజాపాలన, కలెక్టర్ గ్రీవెన్స్ డే పెండింగ్ అర్జీలు, ఆర్టీఐ, కోర్ట్ కేసుల పై కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు ప్రజల నుండి వచ్చే అర్జీల విషయమై పరిష్కార చర్యలు త్వరితగతిన చేపట్టాలన్నారు. సీఎం ప్రజాపాలన, కలెక్టర్ గ్రీవెన్స్ డే కు సంబంధించి అర్జీల పరిష్కారం, పెండింగ్ అర్జీల సమగ్ర నివేదిక శనివారం సమర్పించాలన్నారు. ఆర్టీఐ కేసులు, కోర్ట్ కేసుల విషయమై నిర్ణీత కాలంలో చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో మండల తహసీల్దార్ కార్యాలయంలో చేపట్టే ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

## పాల్వంచలో లైటింగ్ డెకొరేషన్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ప్రారంభం



**పాల్వంచ, కెరటం న్యూస్ ప్రతినిధి:** పాల్వంచ పట్టణ పరిధిలోని అల్లూరి సెంటర్‌లో లైటింగ్ డెకొరేషన్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ శుభకార్యాలలో డెకొరేటర్స్ దే ప్రధాన భూమిక అన్నారు. వినియోగదారులకు అందుబాటులో వుండేలా ధరలు నిర్ణయించాలని కొత్వాల అన్నారు. కొత్వాలను సన్మానించిన యూనియన్ నాయకులు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కొత్వాల ను శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూనియన్ నాయకులు మహ్మద్ అన్వర్, కత్తి శ్రీనివాస రావు, పెచ్చెట్టి శ్రీనివాసరావు, షేక్ యూసఫ్, కొట్టే రవి, అంబటి వెంకట్, కొట్టే రమేష్, నంది వీరభద్రం, కొల్లూరి కార్తీక్, కొట్టే ప్రభాకర్, భూక్యా వెంకటేశ్వర్లు, గుర్రం ప్రసాద్, కత్తి వెంకట్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, అజిత్, తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ పారిశుధ్య తో పాటు పారిశుధ్య కార్మికుల భద్రత కూడా ముఖ్యం

- మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర మున్సిపాలిటీ కార్మికులకు భద్రత ప్రాణాలికతో అప్రాన్ మరియు సేఫ్టీ హెల్మెట్ పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ విద్యాలత, 17వ వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర రావు , కమీషనర్ అహమద్ సఫి ఉల్లా,ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, గద్దల స్వామి ,మునిసిపల్ హెల్త్ అసిస్టెంట్ రేవతి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ సేవలు అభినందనీయం: ఎంఇఒ వై ప్రభాకర్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలంలోని మహాదేవపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన బేదంశెట్టి శ్రీనివాస్ సేవలను పలువురు కొనియాడారు. బుధవారం మహాదేవపురం ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన పదవీవిరమణ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మదిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ బేధం శెట్టి శ్రీనివాస్ సేవలు అభినందనీయం అని పేర్కొంటూ తన సేవలు ఒక్క పాఠశాలకే పరిమితం కాకుండా స్వామివివేకానంద స్ఫూర్తితో అన్నదానం, నిరుపేదలకు ఆర్థిక సహాయ కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయంగా పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం బేధంశెట్టి శ్రీనివాస్ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో చిరకాలం వర్ధిల్లాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో బేదం శెట్టి శ్రీనివాస్ బంధువులు, మిత్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ లింగన్న ఆశయాలకై పోరాడుదాం..

- న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి. సక్రు..

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** నూతన ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణం కోసం అంకితమై పని చేసిన ప్రతిఘటన ఉద్యమ నాయకుడు కామ్రేడ్ లింగన్నని కామ్రేడ్ లింగన్న ఆశయాల కోసం ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందని సిపి(ఎంఎల్ )న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి. సక్రు అన్నారు బుధవారం అంజనాపురం అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద కామ్రేడ్ లింగన్న ఐదో వర్ధంతి సభ జరిగింది ఈ సందర్భంగా జి .సక్రు ప్రసంగిస్తూ కామ్రేడ్ లింగన్న రాంజీ' గుండు బీరసముండా' కొమరం భీమ్ బాటన్న. కోటన్న .కొండన్న లాంటి సమరయోధుల సాయుధ పోరాట మార్గం ఎంచుకొని ఆయుధాన్ని అందుకొని



గ్రామ పల్లెలను ఏకం చేసి ఉద్యమాలు ఊపిరిగా ప్రజా సమస్యలే ప్రాణంగా దోపిడి పాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేశాడని ఆయన అన్నారు. కామ్రేడ్ లింగన్న గూడు నీడలేని పేదవారి కోసం పోడు భూములను కొట్టించి వారికి విద్య వైద్యం లాంటి సౌకర్యాల కోసం కొట్టాడే విధంగా చైతన్యం చేసి ప్రజలు నడిపించాడని ఆయన అన్నారు .కామ్రేడ్ లింగన్న పెట్టుబడిదారుల వ్యతిరేకంగా వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించారని ఈ క్రమంలో కార్పొరేట్ శక్తులు కన్ను గుండాలలోని ఖనిజ సంపదపై అడవి భూములపై పడిందని దీనికి వ్యతిరేకంగా కామ్రేడ్ లింగన్న ప్రజల్ని చైతన్యం చేసి ఉద్యమాలు నిర్వహించారని ఎలాగైనా కామ్రేడ్ లింగన్నని అడ్డుపెట్టాలని నేపముతో రాజ్యం పోలీసు ఒకటై కామ్రేడ్ లింగన్న బూటకపు ఎన్కౌంటర్లో కాల్చిచంపారని ఆయన అన్నారు కామ్రేడ్ లింగన్నను ఎన్కౌంటర్లో చంపినతమాత్రాన ఉద్యమాలు ఆగమని ఉద్యమాలు మరింతగా బలోపేతం అవుతాయని కామ్రేడ్ లింగన్న ఏ ఆశయాల కోసం పని చేశాడో ఆ ఆశయాలకు అనుకూలంగా నేటితరం ఉద్యమించవలసిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బి మంగీలాల్ ప్రశాంత్ మాల్ కి కామెడీ హుసేని రంగి తదితరులు పాల్గొన్నారు..

## మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గార్ల మండలంలో ఆకస్మిక పర్యన



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** బుధవారం గార్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా పరిషత్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలను, అంగన్వాడి సెంటర్, గార్ల రాంపురం చెక్ డాం, ముల్కనూరు పి.హెచ్.సి ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిధిలో వర్షాకాలం సీజన్లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు అందుతున్న సేవలపై వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యకర్తలు, మండల వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసి విష జ్వరాలు ప్రబలకుండా, సానిటేషన్, వైద్య సూచనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు, జిల్లా పరిషత్, బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి తరగతి గదిలోని విద్యార్థులతో మాట్లాడారు.అనతరం ఉపాద్యాయులతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని, విద్యార్దులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని పాఠశాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగునీరు, విద్యుత్తును ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్దుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం మెనూ ప్రకారం అందించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. అనంతరం గార్ల, రాంపురం చెక్ డ్యాంను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ లో తహసీల్దార్ రవీందర్, ఎంపిఓ, సంబందిత అధికారులు ఉన్నారు.

## అనారోగ్యం మృతి చెందిన మెకానిక్ యుగంధర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన టూ వీలర్ మెకానిక్ వల్లపుదాసు యుగేందర్ అనారోగ్యంతో మృతి చెందగా పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందించారు, గార్ల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం చేశారు గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ మృతదేహానికి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, కోలా కుమార్ గౌడ్, బానోత్ హాతిరామ్ షేక్ యాకుబ్ పాష గార్ల బైండ్ల కుల సంఘం పెద్దలు గంగుల చిన్న వెంకటేశ్వర్లు బంధువులు తదితరులు ఉన్నారు.

**మెకానిక్ల అధ్వర్యంలో ఆర్థిక సహాయం**

మండల కేంద్రానికి చెందిన పలువురు మెకానిక్ లు,ఆటో మొబైల్ షాపు ల యజమానుల అధ్వర్యంలో యుగేందర్ మృతదేహంపై పూలమాలలతో నివాళులు అర్పించి మృతుడి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆర్థిక సహాయం అంద జేసిన వారిలో తాళ్లూరి కొండల్ రావు ఎండి,అజారుద్దిన్,నాని,సతీష్, నిఖిల్, అన్వర్, ఎల్లయ్య,సందీప్, భద్రం, అసిఫ్,సాయి తదితరులు ఉన్నారు.